S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 313 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 22, జులై 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

# కలెక్టర్లు కదలాలి

## క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి

- వారి పనితీరుపై రోజువారీగా సీఎస్, సీఎంవో నివేదికలివ్వాలి
- అజాగ్రత్తగా ఉంటే ఎవరినైనా ఉపేక్షించేది లేదు
- రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు
- 25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- ప్రతి కలెక్టర్ ఖాతాలో రూ.కోటి అత్యవసర నిధులు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో





## 42 శాతం రిజర్వేషన్లను చేర్చడం అసాధ్యం

- సుప్రీంకోర్టు తీర్పుల గురించి తెలిసీ సీఎం డిమాండ్ చేయడం బీసీలను మోసగించడమే
- భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు

**జులై 21, సమయం న్యూస్ , దిల్లీ:** తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ముందస్తు న్యాయసమీక్ష లేకుండా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడం సాధ్యం కాదని భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు స్పష్టం చేశారు. 9వ షెడ్యూల్‌తో ముడిపెట్టకుండా రాష్ట్ర సర్కారే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భాజపా తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి దిల్లీకొచ్చిన ఆయన సోమవారం ఇక్కడి తెలంగాణ భవన్‌లో విలేకరులతో

తరువాయి 2లో

## దళితబంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- 214 మంది లబ్ధిదారులకు సాయం పంపిణీ



**జులై 21, సమయం న్యూస్, చింతకాని:** రాష్ట్రంలోని నిరుపేదలందరికీ ఇళ్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం గాంధీనగర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన సోమవారం భూమిపూజ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం చింతకానిలో 214 మంది లబ్ధిదారులకు రెండో విడత పెండింగ్‌లో ఉన్న రూ.4.63 కోట్ల దళితబంధు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. దళితబంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నిధులతో ఏర్పాటు

తరువాయి 2లో

# రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ

- బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన కేసులో నోటీసులు
- విచారణకు హాజరు కావాలంటూ తేదీలు ఖరారు చేసిన ఈడీ
- జులై 23న రావాలని రానా దగ్గుబాటికి పిలుపు









బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఈడీ పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు ఇచ్చింది. విచారణకు హాజరు కావాలంటూ వారికి తేదీలను ఖరారు చేసింది. జులై 23న రానా దగ్గుబాటి, 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది. బెట్టింగ్

తరువాయి 2లో



2లో

## ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

- ఆయన్ను అవిశ్రాంత పోరాటయోధుడిగా అభివర్ణించిన కాంగ్రెస్

**జులై 21, సమయం న్యూస్, దిల్లీ:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోమవారం 83వ పడిలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటు ప్రాంగణంలోని కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యాలయం (సీపీపీ)లో పార్టీ ఎంపీలు ఖర్గే జన్మదిన వేడుకను నిర్వహించారు. కాంగ్రెస్ ప్రధాన

తరువాయి 2లో

## 'కుమురంభీం కన్జర్వేషన్ రిజర్వ్' నిలిపివేత

- ప్రభుత్వం ఉత్తర్వులు
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రులు, ఆదివాసీ నాయకులు

**జులై 21, సమయం న్యూస్, హైదరాబాద్:** 'కుమురం భీం కన్జర్వేషన్ రిజర్వ్'ను ఏర్పాటుచేస్తూ ఇచ్చిన జీఓ 49ని రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపేసింది. ఈ మేరకు అటవీశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్, మహారాష్ట్రలోని తాడోబా టైగర్ రిజర్వ్‌ల మధ్య టైగర్ కారిడార్ ప్రాంతాన్ని 'కుమురం భీం కన్జర్వేషన్'గా

తరువాయి 2లో



## ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల.. పెట్టుబడులే మన టార్గెట్: సీఎం



- 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సమీక్ష
- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఐటీ కంపెనీలకు మూడు

### రీజియన్లు అనుకూలం

ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సోమవారం నాడు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తరువాయి 2లో

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

(మొదటిపేజీ తరువాయి)

యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది. నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365 తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదంగా మారింది. వీరి ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకోవడంతో పాటు కొంతమంది ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ యాప్‌ల ద్వారా నిర్వాహకులు కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి.

# దళితబంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసిన యూనిట్లను విక్రయించడంతోపాటు ఇతరులు కొనుగోలు చేయడమూ నేరమేనని చెప్పారు. భారీ వర్షంలో సైతం భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో స్థానికులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యం, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్: సీఎం

(మొదటిపేజీ తరువాయి)

రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 202530 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు.

*** మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా నూతన పాలసీ**

అధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.

*** ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం**

ఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

# 'కుమురంభీం కన్జర్వేషన్ రిజర్వ్' నిలిపివేత

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటిస్తూ మే 30న అటవీశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ అటవీ డివిజన్ల పరిధిలోని 1.49 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని దీని పరిధిలోకి తెచ్చారు. అయితే జీవో 49పై స్థానికుల్లో అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తమవడంతో మంత్రులు ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. జీఓ 49ని పక్కన పెట్టినందుకు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఆదివాసీ సంఘాల నాయకులు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్‌లు ఉన్నారు. అనంతరం మంత్రి సురేఖ ఓ ప్రకటనలో..సీఎం ఆదేశాల మేరకు జీఓ 49ని అబేయన్స్(నిలుపుదల)లో పెడుతున్నట్లు తెలిపారు.

# ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా స్వయంగా తయారుచేసిన కేకును ఆయన కోసినట్లు పార్టీ నేతలు తెలిపారు. ట్విటర్ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఖర్గేకు శుభాకాంక్షలు చెబుతూ.. స్వేచ్ఛ, సమానత్వాల కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్న యోధుడిగా ఆయన్ను అభివర్ణించింది. అసమాన ధైర్య సాహసాలు, వివేకం, రాజకీయ కుశలతతో ఆయన పార్టీని నడిపిస్తున్నారని పేర్కొంది. ఖర్గే దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించాలంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో శుభాకాంక్షలు చెప్పారు. ఖర్గే నాయకత్వం, దేశ ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి అందరికీ స్ఫూర్తినిస్తుంటాయని రాహుల్ పేర్కొన్నారు. ప్రియాంకాగాంధీ, తమిళనాడు సీఎం ఎం.కె.స్టాలిన్, కేరళ సీఎం పినరయి విజయన్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖ్కు తదితరులు ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

# కలెక్టర్లు కదలాలి...

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్: జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని... ఉదయం ఏడు గంటలకే ఇంటి నుంచి కదలి, పనిలో నిమగ్నం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు ఎక్కడికి వెళ్లారో, ఏం చేశారో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం కార్యాలయ అధికారులు రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఎరువులకు కొరత లేదని, ప్రతి దుకాణం ముందు నిల్వల బోర్డులు ఏర్పాటు చేయించాలని పేర్కొన్నారు. యూరియాను దారిమళ్లిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంటలకు నీటి కొరత రానీయవద్దని, సీజనల్ వ్యాధులను నివారించాలన్నారు. వాతావరణశాఖ అందించే సూచనల ప్రకారం హైదరాబాద్ మహానగరంలో వర్షాలు పడే ప్రాంతాలకు మూడు గంటల ముందే పోలీస్ కమిషనర్లు చేరుకుని, ట్రాఫిక్ సమస్యలను నివారించాలన్నారు. సోమవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ''రాష్ట్రంలో వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి. జిల్లాల్లోని అన్ని విభాగాల అధికారులను సమాయత్తం చేయాలి. రాజధానిలో వర్షం వస్తే రహదారులపై నీరు నిలిచిపోయి గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ప్రమాదాలూ జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు అన్ని విభాగాలు మరింత సమర్థంగా పనిచేయాలి. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా జీహెచ్‌ఎంసీతోపాటు పోలీస్, ట్రాఫిక్ విభాగాలు, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపకశాఖ, హైడ్రా ఆధ్వర్యంలోని 150 బృందాలు వెంటనే రంగంలోకి దిగాలి. వాననీటిని, చెత్తను తొలగించడంతోపాటు కరెంటు పునరుద్ధరణ, ట్రాఫిక్ నియంత్రణను సమన్వయంతో చేపట్టాలి. భారీ వర్షాలపై మూడు గంటల ముందే సమాచారం వస్తున్నందువల్ల హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు ముందుగానే ఆయా ప్రాంతాల సిబ్బందిని అప్రమత్తం చేయాలి. జిల్లాల్లోనూ వర్షాల సందర్భంగా కలెక్టర్లు, ఎస్పీలు విపత్తు నివారణ చర్యలు చేపట్టాలి. పిడుగులు పడినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. పిడుగుపాటుతో ప్రాణనష్టం సంభవిస్తే వెంటనే రెవెన్యూ, పోలీసుశాఖల ద్వారా పంచనామా, ఎఫ్‌ఐఆర్‌లు చేయించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. భారీ వర్షాలతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తి... దోమల బెడదతో డెంగీ, గన్యా, మలేరియా తదితర వ్యాధులు ప్రబలుతున్నాయి. దోమల నివారణకు ఫాగింగ్, క్లోరినేషన్ చేయాలి. పీహెచ్‌సీలు, ఏరియా, జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కచ్చితంగా విధులకు హాజరయ్యేలా చూడాలి. ఎవరైనా అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకోవాలి. పశువైద్యశాలల సిబ్బంది విధులకు గైర్హాజరు కాకుండా నిఘా ఉంచాలి. ఆసుపత్రులు, పశువైద్యశాలలను కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేయాలి. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ అధికారులు ముందుజాగ్రత్తలు తీసుకోవాలి. ఆదివాసీలకు వైద్యసేవలను పరిశీలించాలి. ప్రజలకు ఏ ఆపద వచ్చినా కలెక్టర్లు వెంటనే స్పందించాలి. ప్రతి కలెక్టర్ ఖాతాలో రూ.కోటి అత్యవసర నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేస్తుంది.

**నీటి యాజమాన్యంపై దృష్టి...**

భారీ వర్షాల దృష్ట్యా నీటి యాజమాన్యంపై నీటిపారుదలశాఖ దృష్టి సారించాలి. చెరువులు, కుంటలకు, కాల్వలకు గండ్లు పడకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలి. కృష్ణా బేసిన్ పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల కింద నీటి విడుదల మొదలైంది. త్వరలోనే నాగార్జునసాగర్ నీటిని విడుదల చేస్తాం. గోదావరి బేసిన్‌లో నీరు తక్కువగా ఉంది. ఆగస్టులో నీళ్లొస్తాయి. గతేడాది 2.85 కోట్ల టన్నుల మేరకు వరి పండించి దేశంలో మొదటి స్థానంలో నిలిచాం. ఈసారి అదే స్థాయిలో పంటలు పండేలా నీరందించాలి.

**యూరియా పంపిణీని పర్యవేక్షించాలి**

రాష్ట్రంలో వచ్చే నెల పదో తేదీ వరకు అవసరమైన ఎరువుల నిల్వలున్నాయి. ఆగస్టు కోటా కూడా త్వరలోనే రాష్ట్రానికి సరఫరా అవుతుంది. కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారాన్ని చూసి...రైతులు ఎరువుల దుకాణాల వద్దకు పరుగులు తీస్తున్నారు. వారికి వాస్తవాలు తెలియజేయాలి. కలెక్టర్లు రోజువారీగా ఎరువుల పంపిణీని ఆన్‌లైన్‌లో పర్యవేక్షించాలి. ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దుల్లో తనిఖీలు చేయాలి. ఎరువుల పంపిణీపై ఏర్పాటు చేసిన ఫోన్ నంబర్‌ను దుకాణాలు, బస్‌స్టేషన్లలో ప్రదర్శించాలి.

**రేషన్ కార్డుల పంపిణీ**

గతంలో రేషన్‌కార్డులపై ప్రజలకు ఆసక్తి ఉండేది కాదు. సన్న బియ్యం పంపిణీతో డిమాండ్ పెరిగింది. రాష్ట్రంలో 96.95 లక్షల కుటుంబాలకు కార్డులున్నాయి. మరో 7 లక్షల మందికి కొత్త కార్డులు ఇవ్వబోతున్నాం. దీంతో దాదాపు 31 లక్షల మంది అదనంగా లబ్ధి పొందుతారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒకచోట రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మంత్రి పాల్గొనాలి. ప్రతి మండలంలో కలెక్టర్లతో పాటు అదనపు కలెక్టర్లు పాల్గొనాలి. ప్రతి మండలానికి నోడల్ అధికారిని నియమించాలి'' అని సీఎం సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొంగులేటి, కోమటిరెడ్డి, పొన్నం, వివేక్, వాకిటి శ్రీహరి, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒక్కోరోజు ఒక్కోచోట అంచనాలకు మించి పడుతోంది. రెండు నెలలపాటు అన్ని విభాగాల అధికారులు జిల్లాల్లో అందుబాటులో ఉండాలి. వాతావరణశాఖ అందించే వర్ష సూచనలను వెంటనే అన్ని గ్రామాలకు చేరవేసి.. రైతులను, ప్రజలను అప్రమత్తం చేసే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలి. ప్రతి ఎరువుల దుకాణం వద్ద ఇద్దరు పోలీసులు, ఒక రెవెన్యూ ఉద్యోగిని నియమించి... పంపిణీ సజావుగా జరిగేలా చూడాలి. యూరియాను పంటల కోసమే కాకుండా 2030 శాతాన్ని ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని కేంద్ర మంత్రి నడ్డా చెప్పారు. ఎవరైనా వ్యవసాయేతర, వ్యాపార అవసరాలకు యూరియాను దారిమళ్లిస్తే క్రిమినల్ కేసులు పెట్టాలి. తుంగతుర్తిలో లాంఛనంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కార్డులను పంపిణీ చేయాలి. ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు కార్డుల పంపిణీ కార్యక్రమాలకు హాజరు కావాలి.

# 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడారు. ''రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న కాంగ్రెస్ డిమాండ్ హాస్యాస్పదం. 9వ షెడ్యూల్‌లో చేర్చే ఏ అంశమైనా న్యాయసమీక్షకు లోబడే ఉంటుందని 1973లో కేశవానంద భారతి కేసులో, 2007లో ఐఆర్ కోయెల్హో వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. తమిళనాడు రిజర్వేషన్ల అంశం ఇప్పటికీ కోర్టు ముందుంది. ఈ విషయం తెలిసీ 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేయడం ఓబీసీ సమాజాన్ని తప్పుదారి పట్టించడమే. ప్రభుత్వ ప్రకటన వెనుక ఎన్నికలు నిర్వహించకూడదన్న కుట్ర దాగుంది. మధ్యప్రదేశ్‌లో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని, జనాభాను బట్టి 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదే తరహాలో అమలు చేయాలి. బీసీఈ కింద ముస్లింలకు విద్య, ఉద్యోగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను రాజకీయాలకు విస్తరింపజేస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తాం'' అని రామచందర్‌రావు స్పష్టంచేశారు. బండి సంజయ్, ఈటల మధ్య నెలకొన్న విభేదాలను కుటుంబ అంతర్గత సమస్యగా కొట్టిపారేశారు. రేవంత్‌కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కవిత కేటీఆర్ ఇలా అన్ని పార్టీల్లోనూ సమస్యలున్నాయని చెప్పారు. ఎవరు క్రమశిక్షణ తప్పినా పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు.

# మన ఆయుధాల వైపు ప్రపంచం చూపు: మోదీ



దిల్లీ: ఆపరేషన్ సిందూర్‌తో మన సైనికుల సత్తాను చూశామని, మన దేశంలో తయారైన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కనిపిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. సోమవారం పార్లమెంటు సమావేశాలకు ముందు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్‌లో వందశాతం లక్ష్యాలు సాధించామని, కచ్చితత్వంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని చెప్పారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయోత్సవంగా పార్లమెంటు సమావేశాలను నిర్వహించుకోవాలన్నారు. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర విజయవంతం కావడం స్ఫూర్తిదాయకమన్నారు.

*** సజావుగా నడిచేలా సహకరించండి: స్పీకర్**

సభ సజావుగా జరగడానికి, నిర్మాణాత్మక చర్చలకు సహకరించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు. పార్లమెంటును ప్రజాస్వామ్య పవిత్ర దేవాలయంగా అభివర్ణించారు. సభ పనితీరు చట్టసభ సభ్యుల మధ్య సహకారం, నిర్మాణాత్మక చర్చలపై ఆధారపడి ఉంటుందని నొక్కి చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్'లో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు.

**రాజకీయ ఉద్రిక్తతలు సడలించుకోవాలి**

రాజ్యసభలో ఛైర్మన్ ధన్‌ఖడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే రాజకీయ వైరం, ఉద్రిక్తతలు నిరంతరం ఉండటం తగదని చెప్పారు. బహిరంగంగా ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని పార్టీలను కోరారు. ఘర్షణకు అతీతమైన చర్చలు జరపాలని, దేశ పురోగతికి నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని పిలుపునిచ్చారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ సుహృద్భావంతో మెలగాలని, తగని భాషను వాడవద్దని కోరారు. మనలో మనం కొట్లాడుకుంటే అది శత్రువును బలపరుస్తుందని చెప్పారు.

# 30న జీఎస్ఎల్వీ–ఎఫ్16 ప్రయోగం

*** కక్ష్యలోకి ఇస్రో, నాసా ఉమ్మడి ఉపగ్రహం నిసార్**

శ్రీహరికోట : ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నాసా, ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్(నిసార్)ను జీఎస్ఎల్వీఎఫ్16 వాహకనౌక ద్వారా తిరుపతి జిల్లాలోని షార్(శ్రీహరికోట) నుంచి ఈ నెల 30న సాయంత్రం 5.40 గంటలకు ప్రయోగించనున్నట్లు ఇస్రో పేర్కొంది. ఈ క్రమంలో షార్‌లోని శాటిలైట్ ప్రిపరేషన్ బిల్డింగ్ నుంచి నిసార్ ఉపగ్రహాన్ని రెండో ప్రయోగ వేదిక సమీపంలోని వాహన అనుసంధాన భవనం(వ్యాబ్)కు తరలించారు. అక్కడ జీఎస్ఎల్వీ శిఖర భాగాన అనుసంధానం చేయనున్నారు. ప్రత్యేకమైన



భూపరిశీలన ఉపగ్రహమైన నిసార్ బరువు 2, 392 కిలోలు. ఇది డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ ఎపర్చర్ రాడార్(నాసా ఎల్‌బ్యాండ్, ఇస్రో ఎస్‌బ్యాండ్)తో భూమిని పరిశీలించనుంది. ఈ ఉపగ్రహం భూగోళం మొత్తాన్ని అన్ని వాతావరణ పరిస్థితుల్లో(పగలు, రాత్రి) స్కాన్ చేసి, 12 రోజుల వ్యవధిలో డేటాను అందించనుంది.



* భద్రాచలం ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాలలో పురుగుల అన్నం
* 3 రోజులుగా పురుగుల అన్నం పెడుతున్నారని, ప్రిన్సిపాల్, హాస్టల్ అధికారులుకు చెప్పినా పట్టించుకోవడం లేదని విద్యార్థినుల ఆవేదన
* ఉదయం టిఫిన్ కోసం చేసిన 80 కేజీల కిచిడీలో కూడా పురుగులు రావడంతో, భోజనం చేయకుండానే తరగతి గదులకు వెళ్లి నిరసన తెలిపిన 600 మంది విద్యార్థినులు

# కాల్పోల్ తండాను సందర్శించిన కలెక్టర్

* వైద్య శిబిరం ఆకస్మిక తనిఖీ
* పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశం





నిజామాబాద్, జూలై 21 (సమయం న్యూస్): మోపాల్ మండలంలోని కాల్పోల్ తండాను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. తండాలో పలువురికి జ్వరాలు సోకిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వర పీడితుల వివరాలను, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి అధికారులను వివరాలు తెలుసుకున్నారు. జ్వరాలు ప్రబలేందుకు గల కారణాలను గుర్తిస్తూ, పరిస్థితి అదుపు తప్పకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జ్వరాలు, ఇతర అనారోగ్య కారణాలతో అస్వస్థతకు గురైన వారికి మెరుగైన చికిత్సలు అందించాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానికులు వైద్య శిబిరాన్ని సందర్శించి తగిన చికిత్సలు పొందేలా చూడాలన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని స్థానిక అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాల నడుమ నీరు నిలువ ఉండకుండా చూడాలని, పారిశుధ్య సమస్య నెలకొనకుండా శానిటేషన్ పనులు జరిపించాలన్నారు. మురికి కాల్వలు, నీరు నిలువ ఉన్న ప్రదేశాలలో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, ప్రతి ఇంటిని సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా తండాలోని ఆయా నివాస ప్రాంతాలను సందర్శిస్తూ, స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నివాస ప్రాంతాల నడుమ నిరుపయోగంగా ఉన్న టైర్లు, ఇతర వస్తువులను గమనించిన కలెక్టర్, వాటిని నివాస ప్రదేశాలకు దూరంగా పారవేయాలని స్థానికులకు హితవు పలికారు. లేనిపక్షంలో దోమలు వ్యాప్తి చెంది జ్వరాలు, సీజనల్ వ్యాధులు వచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. మరో వారం రోజుల పాటు తండాలో వైద్య శిబిరం ఉంటుందని, జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే శిబిరాన్ని సందర్శించి చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. పరిస్థితి అదుపులోనే ఉందని, ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని తండా వాసులకు కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ అధికారి డాక్టర్ తుకారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మోపాల్ ఎంపీడీఓ రాములు, ఎంపీఓ కిరణ్ తదితరులు ఉన్నారు.



# కంజర రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్, జూలై 21 :(సమయం న్యూస్) మోపాల్ మండలం కంజర గ్రామంలో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ స్కూల్/కళాశాలను కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని విభాగాలను తిరుగుతూ, నిశితంగా పరిశీలించారు. కిచెన్, డార్మెటరీ, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ లలో వసతులను పరిశీలన జరిపారు. విద్యార్థినుల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. స్టోర్ రూంలో నిల్వ ఉన్న బియ్యం, పప్పు దినుసులు, వంట నూనె ఇత్యాది సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య స్థితిగతులు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా? అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాల తరగతి గదులు, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్వహణ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# గల్లి గల్లి లో ఘనంగా బోనాల పండుగ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఫలహారం బండి ఊరేగింపు.
- భారీ సంఖ్యలో కళారూపాలు, అలకరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- బోనం సమర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు
- అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్ చెరు, జూలై 21, సమయం న్యూస్ : పటాన్ చెరులో ఆషాడమాసం బోనాల సంబురాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని ప్రతి అమ్మవారి ఆలయం భక్తులతో కిటికిటలాడింది. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయం నుండి భారీ ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది కళాకారులు, పోతురాజులు, శివ సత్తుల పూనకాలతో ప్రజలందరూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కొద్దిసేపు నృత్యం చేసి అందరిని ఉత్సాహపరిచారు. ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని వివిధ కాలనీలో గల అమ్మవారి దేవాలయాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, వారి కుటుంబ సభ్యులు ఏడుగుల్ల పోచమ్మ దేవాలయంలో బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సిఐ వినాయక్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, జిఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# మడికొండలో సి ఎన్ జి గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి

మడికొండ జూలై 21 (సమయం న్యూస్): నగర పరిధి మడికొండ ప్రాంతం లో నూతనం గా ఏర్పాటు చేసిన ఆదిత్య(సి ఎన్ జీ)గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార ప్రసార శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. ఈ కార్యక్రమం లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య వర్దన్న పేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి వరంగల్ (పశ్చిమ)శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి కార్పొరేటర్ లు సి ఎన్ జీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన 'కాట' దంపతులు

పటాన్ చెరు(అమీన్ పూర్), జూలై 21, సమయం న్యూస్; తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పద్మిని దంపతులను, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణిలు మంత్రి నివాసంలో కలిశారు. సోమవారం మంత్రి దామోదర రాజనర్సింహ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు వారికి పుష్పగుచ్ఛం అందించి, శాలువతో ఘనంగా సన్మానించారు. దామోదర రాజనర్సింహ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

# చెల్పూర్ లో బస్టాండ్ ప్రారంభించిన మంత్రులు పొంగులేటి , శ్రీధర్ బాబు



జయ శంకర్ భూపాల పల్లి, జులై21 (సమయం న్యూస్) : ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నట్లు రాష్ట్ర రె వెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం గణపురం మండలం, చెల్పూర్ లో 5.50 కోట్లు కెటిపిపి సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న నూతన బస్ స్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మనం చేపట్టే మంచి కార్యక్రమాలకు ఎపుడు దేవుని ఆశీస్సులు ఉంటాయని, అన్ని వేళలా సహకరిస్తారని తెలిపారు. ఈ ప్రాంతం సస్య శ్యామలం గా ఉండాలని ప్రభుత్వం ఎల్లపుడు ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. దివంగత నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి మహిళలను లక్షాధికారులను చేయాలని సంకల్పించారని, ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కోరిక అని, మహిళలకు మహిళా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేసి ఆర్ టి సి బస్సులు, పెట్రోల్ బంక్ లు , సోలార్ పవర్ కేంద్రాలు, దాన్యం సేకరణ కేంద్రాలు, మహిళా క్యాంటీన్లు, అమ్మ ఆదర్శ పాఠశాలలు లాంటి కార్యక్రమాలు ఆడబిడ్డలను ముందు పెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్న 10 నెలలో 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని, రైతు భరోసా 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 500లకు గ్యాస్ సిలిండర్, పేదలకు మెరుగైన వైద్య సేవలకు 10 లక్షలు ఆరోగ్య శ్రీ ఇస్తున్నామని తెలిపారు. 5 లక్షల కొత్త రేషన్ కార్డులతో పాటు 16 లక్షల కొత్త పేర్లను పాత కార్డులలో నమోదు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా 3.50 లక్షలు ఇస్తున్నామని, భూపాలపల్లి నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇళ్లు మంజూరు చేశామని, రాబోయే రోజుల్లో అదనంగా 1500 ఇళ్లు ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ప్రతి సోమవారంఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఇంకా రాబోయే రోజుల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని స్పష్టం చేశారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు 3 సార్లు ఓడిపోయిన ప్రజల మన్ననలు పొంది నాలుగో సారి అత్యధిక మెజారిటీతో గెలిచారని, ఓడిపోతే ప్రజలను ఒదిలేసే వాడు నాయకుడు కాదు, ఓడినా గెలిచినా ప్రజల వెన్నంటి ఉండే వాడు అసలైన నాయకుడని అభినందించారు. నియోజక వర్గంలో గత ప్రభుత్వం హయంలో వరదలు సంభవించి నష్టం జరిగితే అది పూడ్చడానికి కాలుకు బలపం కట్టుకుని మరి అన్ని శాఖల మంత్రుల దగ్గరికి తిరిగి నియోజక వర్గం అభివృద్ధికి నిద్ర హారాలు మాని కృషి చేస్తున్నారన్నారు. కర్ణాల కుంట 180 ఎకరాల సమస్యను పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇళ్ల విడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇస్తామని పేర్కొన్నారు. సత్తన్న ను ఎలా గెలిపించి ప్రభుత్వాన్ని నిలబెట్టారో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఈ ప్రభుత్వానికి మీ అస్సీస్సులు, గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందని తెలిపారు. సంవత్సరం కాలం నుండి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్ళుగా భావించి నడిపిస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వ యాయంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు కొరకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్నప్పటికీ నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గానికి 3, 500 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 15 వేల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేశామని, 5వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసామని తెలిపారు. నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. చెల్పూర్ లో 5 కోట్ల 50 లక్షలు తో లక్షల కేటిపిసి ఎస్ ఆర్ నిధులతో బస్టాండ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల విద్యకు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గణపురంలో 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేశామని మహిళలకు మినీ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయటం కొరకు 20 ఎకరాల కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటుకు సబ్సిడీ ఇస్తుందని సద్వినియోగం చేసుకుని వ్యాపారవేత్తలు ఎదగాలని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ఉచిత విద్యుత్ గ్యాస్ వివరించారు. భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గోరి కొత్తపల్లి, టేకుమట్లలో 6 కొట్లతో ప్రభుత్వ భవనాలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గోరి కొత్తపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వందల సంవత్సరాలు నుండి నియోజక వర్గంలో భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు రాక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. భూ భారతి చట్టంతో 12 సంవత్సరాలు మోకాపై ఉంటే పట్టాలు జారీ చేయు విధముగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అనునిత్యం పని చేస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాకు బై పాస్ రోడ్డు, మైనింగ్ కళాశాల, పాలి టెక్నిక్ కళాశాల, డిబిఎం 38 కాలువకు 320 కోట్లు మంజూరు చేయాలని సూచించారు. దీని వల్ల 44700 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్టీసీ ఎడ్ సలోమం, ఆర్ ఎం విజయ భాను, డిఎం ఇందు, సింగిల్ విండో చైర్మన్లు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# విపక్షంగా... విఫలం అవుతోన్న కాంగ్రెస్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది. నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢ నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్ధతులు ,రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు 12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండిరగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ ఆంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి. అయితే, ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. నిజానికి ఈ సమస్యలను ఏదో ఒకరూపంలో చర్చించి, సమాధానాలు రాబట్టవచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో వాటిని కొనసాగించడం ద్వారాను సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అలా చేయడం లేదు. కేవలం రచ్చచేయడం ద్వారా వార్తల్లోకి ఎక్కాలని చూస్తోంది. ప్రజలు ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా ఎజెండాను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ ప్రతిసారీ విఫలం అవుతోంది. పార్లెంట్ లోపలా,బయటా విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోంది. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ వెనుకబడుతున్నారు. దీనికి కారణం స్పష్టమైన విధానాలు. నాయకత్వ లోపాలే కారణంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు అనగానే ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్న ఆలోచనలు చేయాలి. పార్లమెంటులో ఎలా చర్చిస్తే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చన్న వ్యూహం ఉండాలి. ఇలాంటి వ్యూహాలు లేకపోవడం వల్లనే కాంగ్రెస్ కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమవుతోంది. అలాగే యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. సమస్యలు ఎదురైనప్పుడు సత్తా చాటాలి. అందుకు పార్లమెంట్ మంచి వేదిక. ముందుతరం కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన విధానాలు ఏమిటి? ఇప్పుడు ఆ పార్టీ యువ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే జవాబు లభించగలదు. ప్రధానంగా ఓ 20 రోజుల పాటు జరిగే పార్లమెంటులో ఏయే అంశాలు చర్చించాలి, ఎలా చర్చించాలి అనే ప్రణాళిక ఉండాలి. కానీ అలా జరగడంలేదు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు ఎలాగూ లేవు. కనీసం ఇతర సీనియర్ నేతలతో చర్చించి, పార్లమెంట్ వ్యూహం అనుసరించాలి. అదీ చేయడం లేదు. ఈ కారణంగా మెజారిటీ ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. నెహ్రూ,ఇందిరాగాంధీ అనుసరించిన విధానాలను కూడా రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, పోకడలను ఆకళింపు చేసుకొని అందుకు అనుగుణంగా పార్టీకి దిశానిర్దేశం చేయడంలో రాహుల్‌గాంధీ విఫలం అవుతున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణం గా వ్యూహ రచన చేస్తూ పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపిస్తున్నారు. సమస్య ఏదైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అలాంటప్పుడు సమస్యను ఎలా, ఎప్పుడు చర్చించాలన్న వివేచన చేసుకోవాలి. అదేపనిగా వాయిదా తీర్మానాలు ఇవ్వడం, వాటిని స్పీకర్ తిరస్కరించడం షరామామూలుగా జరిగే ప్రక్రియ. అలాకాకుండా సమస్యలను గుర్తించి, వాటిపై అధ్యయనం చేసి, నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టాలి. అలా చేయడంలో కాంగ్రెస్, దానిని అనుసరిస్తున్న ఇతర పార్టీలుకూడా విఫలం అవుతున్నాయి. తక్షణ చర్చ అన్నది దేశంలో కొంపలు అంటుకుంటే తప్ప జరగదు. ఈ మాత్రం కూడా తెలియని వారు మన నేతులగా ఉండడం దేశం చేసుకున్న దౌర్భాగ్యం. పార్లమెంట్ సమయాన్ని వృధా చేయకుండా సమస్యలను చర్చించేలా చేస్తు తప్ప ప్రజలు నమ్మరు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? ఎన్నికల్లో ఆయన విజయాలు అందుకోవడానికి కారణం ఏమిటి? అని అధ్యయనం చేయకుండా కాలం చెల్లిన నినాదాలను అందిపుచ్చుకోవడం అవివేకం అవుతుంది. అందుకే భారతీయ జనతా పార్టీ మెజారిటీ ప్రజలకు చేరువ అవుతుండగా, కాంగ్రెస్ పార్టీ దూరమవుతోంది. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా, యువతరం మనోభావాలతో పొంతన లేకుండా రాహుల్‌గాంధీ ఆలోచనలు ఉండటం కాంగ్రెస్ పార్టీకి శాపంగా పరిణమిస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోతోంది. ప్రజల సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా పోతోంది. దీనికి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పక తప్పదు.

# నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పన లో రాష్ట్ర ప్రభుత్వం అండ గా ఉంటుంది

* **మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**



భూపాల పల్లి జులై 21(సమయం న్యూస్) : యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ (TASK) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతకు బహుళ జాతి సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, టాస్క్ ద్వారా 50 పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కేంద్రాలు యువత తమపై తాము ఆధారపడేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, శిక్షణా కేంద్రంలో ఫాకల్టీ ఉత్తమంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం నామమాత్రంగా కాకుండా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కేంద్రాన్ని ఉత్తమ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి, జెన్కో వంటి ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కోసం నిరుద్యోగ యువతకు ఈ కేంద్రాలు ఉపాధి కల్పన వేదికగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారులకు నూతన బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు.

# శాంతి భద్రత ల పై అత్యంత ప్రాధాన్యత

* **మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
* **పొంగులేటి శ్రీనివాస్వరెడ్డి.**



కొత్తపల్లి ఘోరీ జూలై 21(సమయం న్యూస్) : శాంతిభద్రతల పరిరక్షణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం గోరి కొత్తపల్లి మండలంలో నూతనంగా నిర్మితమైన పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు సభలో మంత్రులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, చట్ట వ్యవస్థ పటిష్టంగా ఉండేలా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గోరి కొత్తపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇది స్థానిక ప్రజలకు రక్షణకు భాసటగా నిలుస్తుందని తెలిపారు.

# మహిళా శక్తి ద్వారా మహిళా ఆర్థిక చేయూత

**ఎమ్మెల్యే డా.వర్షికా రెడ్డి**



మహబూబ్ నగర్ జులై21(సమయం న్యూస్) : మహిళలను ఆర్థికంగా తీవ్రంగా చేయూత నందించేందుకు మహిళా శక్తి ద్వారా పలు కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందని నారాయణ పేట ఎమ్మెల్యే డా. పర్ణికా రెడ్డి అన్నారు ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలకు పెద్ద సంఖ్యలో కోయిల కొండ మండల మహిళలు హాజరవడం సంతోషంగా ఉందని అన్నారు. శనివారం కోయిలకొండ మండలం లోని ఆచార్యపురం వీరభద్ర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బి.అర్.ఎస్ ప్రభుత్వం మహిళా సోదరీమణులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని, ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క గారి ఆలోచనతో వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అంద చేస్తున్నట్లు తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాల లో మహిళలు సభ్యులుగా చేరి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలక కమిటీలకు మహిళా సంఘాల నుండి అధ్యక్షులు గా నియమించినట్లు., పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టు పనులు హిళా సంఘాలకే అప్పగించడం జరిగిందని తెలిపారు.

* **మొబైల్ ఫిష్ యూనిట్, ఆర్టీసీ అద్దె బస్సుల ద్వారా ఆదాయం**

మహిళలకి లోన్ బీమా, ప్రమాద బీమా అంద చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గంలో ఐదు మందికి ప్రమాద బీమా అంద చేసినట్లు., నారాయణపేట నియోజకవర్గంలో జిల్లా మహిళా సమాఖ్య ద్వారా నారాయణ పేటలో పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి గారిచే ఫిబ్రవరి నెలలో ప్రారంభించడం జరిగింది, సోలార్ విద్యుత్ ప్లాంట్ లు మహిళా సోదరిమణులు ద్వారా నిర్వహించేందుకు ఒప్పందాలు చేసుకొని ఇప్పుడు ట్రయల్ బేసిస్ మీద నియజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోయిలకొండ మండలంలో 94 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు, ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో ఇన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించింది అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కోయిలకొండ మండలంలో కరెంట్ సమస్యలు లేకుండా రామ్ పూర్, కోయిలకొండ, అంకిలంలో దాదాపు 10 కోట్లతో మూడు సబ్ స్టేషన్లు మంజూరు చేసుకొని సబ్ స్టేషన్లకు శంఖుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి భవన్ నారాయణ పేట నియోజకవర్గంలో 5 కోట్లతో మంజూరు చేసినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు, రెండు లక్షల లోపు రుణ మాఫీ, 200 యూనిట్ ల లోపు ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో కోయిలకొండ వద్ద ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవడం. సంతోషించాల్సినా విషయమని, మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గేదెలు, పౌల్ట్రీ ఫామ్ లు, చిన్న వ్యాపారాలు ఇలాంటి చాలా కార్యక్రమాలకు రుణాలు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ముఖ్యమంత్రి మహిళల ద్వారా చేసే కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని తెలిపారు. స్కూల్ యూనిఫాం లు మహిళ సంఘాల ద్వారా కుట్టడం, మహిళ సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల మహిళలకు ఇవ్వడం, సోలార్ పవర్ యూనిట్ లను మహిళలను పారిశ్రామిక వేత్తలు గా తీర్చిదిద్దబోతున్నామని, గోడౌన్ ల నిర్వహణ, పెట్రోల్ బంకులు నిర్వహించడం వంటివి మహిళ ల జరిగేలా చూస్తున్నామని. మహిళలకు ఆదాయం వస్తె కుటుంబం బాగు పడుతుందని. ఊరు బాగాపడేందుకు మహిళలు కలిసి పనిచేయాలని, మహిళలు సంఘాలలో చేరాలని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.అర్.డి.ఓ నరసింహులు, అడిషనల్ డిఆర్డిఓ శారద, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించండి

: **ఇల్లందు డిఎస్పీ చంద్రభాను**

* **ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని 21 పిట్ ఏరియా తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్లో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం**



భద్రాద్రి కొత్తగూడెం జులై21(సమయం న్యూస్) : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను గారి ఆధ్వర్యంలో ఈ రోజు ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని 21 పిట్ ఏరియా తిలక్ నగర్ మరియు విజయలక్ష్మి నగర్ లలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కాలానీలలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి సోదాలలో సరిగ్గా పత్రాలు లేని 15 ఆటోలు, 52 బైకులను సీజ్ చేసి జరిమానాను విధించడం జరిగిందన్నారు.అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ గారి సూచనలు మేరకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 80 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు..

# పాకాల సరస్సు పరిరక్షణపై పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్న

డిల్లీ జులై 21(సమయం న్యూస్) : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు పార్లమెంట్ లో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు, పచ్చదనం పెంపు కోసం కేంద్రం చేపట్టిన కార్యక్రమాలు పాకాల సరస్సు మరియు అభయారణ్యం పరిరక్షణ అలాగే ఎకోటూరిజం అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానం ఇచ్చారు. గోదావరి నది తీరాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల నష్టాన్ని సమగ్రంగా బేరీజు



వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ గ్రీన్ ఇండియా మిషన్ లో భాగంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపడుతున్న చర్యల గురించి మంత్రి వివరించారు. అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా పర్యావరణ అసమతుల్యత సంభవించి గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న నష్టాల గురించి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేస్తూ లోక్ సభ దృష్టికి సమస్యను తీసుకు వచ్చారు. జాతీయ గ్రీన్ ఇండియా మిషన్ మొక్కల పెంపకం ప్రాజెక్టు గురించి, పాకాల వన్యప్రాణి సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు. ఇటీవలే కాలంలో ఎకోటూరిజం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై జాతీయ గ్రీన్ ఇండియా మిషన్ విడుదల చేస్తున్న నిధుల గురించి కూడా ఎంపీ తన ప్రశ్నలో ప్రస్తావించారు. కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పాలసీ విధానాలు సంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఇసుకు అక్రమ రవాణా ను అరికట్టేందుకు తమ వైపు నుండి సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. అక్రమ కార్యకాలపాల నిరోధానికి 2016, 2020 లో పర్యావరణ శాఖ నిర్దేశించిన గైడ్ లెన్స్ ప్రకారం తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి వివరించారు. వరంగల్ లో గ్రీన్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో కార్యాచరణ సమగ్రంగా కొనసాగుతుందని మొక్కల పెంపకం పచ్చదనం విస్తరణ విషయం లో తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రణాళిక వివరాలు అందాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు.



# రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమ కొండ జూలై21(సమయం న్యూస్): వరంగల్(పశ్చిమ)నియోజక వర్గ పరిధి కి సంబంధించి సోమవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో అర్హులైన లబ్ది దారులకు నూతన ఆహార భద్రత(రేషన్) కార్డు ల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి పాల్గొని సంయుక్తం గా రేషన్ కార్డులను అందజేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి . ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అజీజ్ ఖాన్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పోరేటర్లు రవీందర్ యాదవ్ వేముల శ్రీనివాస్ విజయ శ్రీ రజాలే మానస రాంప్రసాద్ పోతుల శ్రీమాన్ మామిండ్ల రాజు యాదవ్ చీకటి శారద ఆనంద్ ఆర్ డి ఓ రమేష్ రాథోడ్ భద్రకాళి ఆలయ ధర్మకర్త గాండ్ల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్- 2024" పై ప్రసంగం

డిల్లీ జులై21 (సమయం న్యూస్) : ఓడరేవులు, జల మార్గాలు, నౌకానిర్మాణం శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్ - 2024"దేశానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుం దని ఆశిస్తూ తమ పార్టీ మద్దతు తెలుపుతున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం రోజున సోమవారం ప్రవేశపెట్టిన "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్ 2024"పై ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, మా తెలంగాణ తీరరహిత రాష్ట్రమైనా కూడా వాణిజ్యం లో మాత్రం బాగా ముందున్నదన్నారు. ఐటీ, ఫార్మా, టెక్స్ టైల్స్ తదితర రంగాలలో ఎన్నో దేశాలకు తెలంగాణ ఎగుమతులు చేస్తోందని తెలిపారు.అటువంటిది, ఈ బిల్లులో ఉన్న సవరణలు తెలంగాణకూ, దేశానికీ ఎంతో ఉపయోగపడతాయని భావిస్తున్నామని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఈ బిల్లులోని ముఖ్యాంశాలు క్లాజ్ 2 ప్రకారం "బిల్ ఆఫ్ లేడింగ్ "లో పేరుండే వ్యక్తికి అన్ని హక్కులు, బాధ్యతలు వస్తాయని, వాణిజ్యం సూటిగా, నేరుగా జరుగనున్నదని పేర్కొన్నారు. క్లాజ్ 4 ద్వారా నిజమైన డాక్యుమెంట్స్ ఉన్నవారికి న్యాయపరంగా రక్షణ లభిస్తుందని, మోసాలను అడ్డుకునేందుకు ఇది దోహదపడుతుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. క్లాజ్ 5 కేంద్ర ప్రభుత్వానికి మార్గదర్శకాలు ఇవ్వాలనే అధికారం ఇస్తుందన్నారు. 1856 నాటి పాత చట్టాన్ని రద్దు చేసి, కొత్త అవసరాలకు తగ్గట్టుగా ఇది రూపొందించబడిందన్నారు. మన దేశం నుంచి 202324 ఆర్థిక సంవత్సరంలో 1.2 బిలియన్ టన్నుల సరుకులు మన ఓడరేవుల ద్వారా విదేశాలకు ఎగుమతి చేయడం జరిగిందని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఇది మన దేశ వాణిజ్య రంగంలో ఒక గొప్ప మైలురాయిగా చెప్పుకోవచ్చన్నారు. తెలంగాణ 2023 24ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 బిలియన్ డాలర్ల ఎగుమతులు చేసిందని, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర నగరాలలో నెలకొన్న మధ్య, చిన్న తరహా పరిశ్రమలలో ఉత్పత్తైన సరుకులు విదేశీ మార్కెట్ లకు చేరేందుకు సముద్ర మార్గాన్ని ఉపయోగిస్తున్నట్లు ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ బిల్లుతో ఫార్మా కంపెనీలు మాత్రమే కాదు, చిన్న పరిశ్రమలకు, డాక్యుమెంట్ల క్లారిటీ, హక్కుల స్పష్టత వల్ల ఎంతో ఉపయోగం జరుగుతుందని తెలిపారు. విశాఖపట్నం, చెన్నై పోర్టుల ద్వారా తెలంగాణ నుంచి సరుకులు త్వరగా వెళ్లేలా ఇది మరింత దోహదం చేస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇందులో ఒకటి రెండు ఆందోళనలు కూడా ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా ఈబిల్ (ఎలక్ట్రానిక్ బిల్స్ ఆఫ్ లేడింగ్) ఎక్కువగా వాడుతున్నారని, హైదరాబాద్



నగరంలో ఐటీ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉన్నందున ఈ బిల్లులో ఈబిల్ కు ప్రాధాన్యత ఉండాలని ఎంపీ వద్దిరాజు సూచించారు. చిన్న ఎగుమతిదారులు ఎదురయ్యే వ్యాజ్యాలకు గాను అంతగా ఖర్చు పెట్టే పరిస్థితి ఉండదన్నారు.క్లాజ్ 4 కింద అవకతవకలు, అక్రమాలు నిరూపించాల్సిన భారాన్ని షిప్ మాస్టర్ మీద వేయడం సమస్యలకు దారి తీయవచ్చని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ఈ బిల్లుపై మధ్య, చిన్న తరహా పరిశ్రమల వారికి అంతగా అవగాహనే లేదని, తెలియని చట్టం వాళ్లకు ఉపయోగం కాకపోవచ్చని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తెలంగాణ ఎగుమతిదారులు ఎక్కువగా అమెరికా, యూరోపియన్ యూనియన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తదితర దేశాలకు సరుకులు ఎగుమతి చేసేప్పుడు నాన్ నెగోషియబుల్ సీ వేబిల్స్ వాడుతారని, వాటిని ఈ బిల్లులో గుర్తించలేదని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఈబిల్ లకు చట్టబద్ధ గుర్తింపు ఇవ్వాలని, హైదరాబాద్ ఐటీ పార్కుల ప్రతిభను దీనికి వాడుకోవచ్చని ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వానికి సలహానిచ్చారు. ఏఫ్టీసీఐ లాంటి సంస్థల ద్వారా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, చిన్న ఎగుమతిదారుల కోసం ప్రత్యేకంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని, కేసుల కోసం కోర్టుల చుట్టూ తిరగనవసరం లేకుండా చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర సూచించారు. సీ వేబిల్స్ ను కూడా గుర్తించాలని, ఇది చాలా మంది చిన్న వ్యాపారులకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్, రీజనల్ రింగ్ రోడ్ వంటి వాటిని ఈ బిల్లుతో అనుసంధానించాలని, అప్పుడు నిజంగా మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఈ బిల్లు ద్వారా మన దేశ వాణిజ్య విధానాలు ప్రపంచ ప్రమాణాలకు దగ్గరగా వెళ్తున్నాయని, తెలంగాణ వంటి ఎగుమతుల ఆధారిత రాష్ట్రానికి ఇది పెద్ద ఊపిరిలా ఉంటుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.మధ్య, చిన్న తరహా పరిశ్రమలకు ఈ బిల్లు మరింత బలాన్నిస్తుందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ట్రేడ్ డాక్యుమెంట్లపై నమ్మకం పెరుగుతున్నందున ఈ బిల్లుకు తమ పార్టీ హృదయపూర్వకంగా మద్దతు ఇస్తున్నదని, తెలంగాణ అభివృద్ధికి, దేశాభివృద్ధికి ఇది ఒక గొప్ప అడుగు అవుతుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.



# సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మెదక్ , 21 (సమయం న్యూస్) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం హవేలీ ఘన్పూర్ మండల సర్దన గ్రామం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు.ముందుగా సిబ్బంది హాజరు పట్టిక, ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తదితర విషయాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ



మెదక్ ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచి ప్రజల విశ్వాసాన్ని చూర గొంటున్నారని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించే విధంగా దృష్టి సారించాలని చెప్పారు. తనిఖీలో , ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బోనాల పండగ ఉత్సవాలతో దద్దరిల్లిన న్యూయార్క్

* అమెరికాలో అంగరంగ వైభవంగా బోనాల జాతర





న్యూయార్క్ అమెరికా, జులై 21 (సమయం న్యూస్) : అమెరికా వాణిజ్య రాజధాని న్యూయార్క్ లో తెలంగాణ సంప్రదాయ బోనాల పండగ అంగ రంగ వైభవంగా జరిగింది. గ్రేటర్ న్యూయార్క్, న్యూజెర్సీ చుట్టుపక్కల స్థిరపడిన వందలాది తెలుగు ప్రవాస కుటుంబాలు ఒక్కచోట చేరి బోనాల జాతరను జరుపుకున్నారు. న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ (నైటా) ఆధ్వర్యంలో జరిగిన ఈ పండగ అమెరికాలో తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను చాటింది. ఇటు తెలంగాణలో ఆషాడ బోనాల సందడి మొదలుకాగానే, అటు అమెరికాలో ప్రవాసులు కూడా జాతర ఉత్సవాలకు సిద్ధమయ్యారు. న్యూయార్క్ లో స్థానిక ఐసన్ హోవర్ పార్కులో ఘనంగా బోనాల జాతర జరిగింది. ఆడపడుచులు, అమ్మాయిలు సంప్రదాయ దుస్తులతో స్వయంగా బోనాలను తయారుచేసి దేవతలకు సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం సిరిసంపదలతో మరింత అభివృద్ధి దిశగా పయనించాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని ప్రార్థించారు. తెలంగాణ జానపద కళాకారులు జంగిరెడ్డి, దండుపల్లి శ్రీనివాస్ ల ఆటపాటలు నైటా బోనాలకు మరింత ఉత్సాహాన్ని నింపాయి, వాటి ఆటపాటలతో వేడుకల ప్రాంతం దద్దరిల్లింది. అలాగే అశోక్ చింతకుంట పోతురాజు వేషం వేయగా, వీరితో పాటు ఆహుతులు అందరూ కలిసి ఆడిపాడారు. ఆటపాటలతో పాటు చిన్నారులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులు నైటా ఆధ్వర్యంలో అందించారు. అలాగే ఆహుతులందరికీ తెలంగాణ స్టయిల్లో పసందైన బోనాల విందును నైటా ఎగ్జిక్యూటివ్ కమిటీ వడ్డించింది. న్యూయార్క్ మహానగరంలో నివసిస్తూ తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను నిలుపుకుంటున్న తెలుగు కుటుంబాలకు నైటా అధ్యక్షురాలు వాణి ఏనుగు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన నైటా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులతో పాటు, ప్రముఖ ఎన్ఆర్ఐ పైళ్ల మల్లారెడ్డి, వివిధ ఈవెంట్లను స్పాన్సర్ చేసిన సంస్థలు, వ్యక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.



బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శాంతి వనం కాలనీ నూతన కార్యవర్గం ఏర్పరచుకున్న సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి గారిని వారి నివాసంలో కలిసి కాలనీలో అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్పొరేటర్ గారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ కాలనీలో త్వరలో ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, నరసింహ రెడ్డి, ఉపాధ్యక్షులు శివకుమార్ మునిల్, ప్రధాన కార్యదర్శి ఫణిందర్, ట్రెజరర్ గణేష్, కార్యదర్శి రాజు నాయక్ మరియు తదితరులు ఉన్నారు.

*- అంబర్ పేట, సమయం న్యూస్:*

# బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా బోనాల ఉత్సవం

- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం

సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పటాన్ చెరు(జిన్నారం), జూలై 21, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆషాడ మాస బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై,



ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందని ఆమె అన్నారు. మన భక్తి, మన ఏకత్వం ఈ పండుగ ద్వారా ప్రతిఫలిస్తుందని ఆమె అన్నారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో అందరికీ శాంతి, సంతోషం, సౌభాగ్యం కలగాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని బోనాలు, మొక్కులు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలహారం బండి ఊరేగింపు కార్యక్రమం పోతరాజుల నృత్యాలతో, డప్పుల దరువులతో, గ్రామం మొత్తం పండగ వాతావరణం లో కొనసాగింది. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

* గత నెలలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన అచ్యుతానందన్
* 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేసిన అచ్యుతానందన్
* 2016 వరకు అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్



కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూశారు. గత నెలలో గుండెపోటుతో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 101 సంవత్సరాలు.అచ్యుతానందన్ 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎం వ్యవస్థాపకుల్లో అచ్యుతానందన్ ఒకరు. 1967 నుంచి 2016 వరకు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు. అచ్యుతానందన్ 1923 అక్టోబర్ 20న కేరళలోని అలప్పుజలో జన్మించారు. వెనుకబడిన నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. వివిధ ఫ్యాక్టరీల్లో పని చేస్తూ కార్మిక ఉద్యమంలోకి అడుగు పెట్టారు. స్వాతంత్ర్యానికి ముందు ట్రావెన్‌కోర్ రాష్ట్రంలో భూస్వాములపై పోరాటం చేసి జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.

# జిల్లాలో యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

: పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

* స్టాక్ వివరాలు అన్ని దుకాణాలలో స్టాక్ బోర్డుపై ప్రదర్శించాలి
* సీజనల్ వ్యాధులు ప్రజలకు ఉన్న చర్యలు తీసుకోవాలి
* జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష



సంగారెడ్డి జులై21(సమయం న్యూస్) : జిల్లాలో ఎక్కడ యురియా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ యూరియా కొరత సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండాచేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు... జిల్లాలో యూరియా కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్ని దుకాణాలలో యూరియా స్టాక్ వివరాలు, స్టాక్ బోర్డులలో ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధరకు మాత్రమే యూరియా విక్రయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో యూరియా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అది వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి, డిసిహెచ్ఓ సంగారెడ్డి, ఇరిగేషన్ డి. ఈ. భీమ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెన్నై అపోలో ఆసుపత్రిలో చేరిన సీఎం స్టాలిన్

* సీఎం స్టాలిన్ కు స్వల్ప అస్వస్థత
* మార్నింగ్ వాక్ చేస్తుండగా కళ్లు తిరిగిన వైనం
* ఆరోగ్యపరంగా స్టాలిన్ కు ఎలాంటి ఇబ్బంది లేదన్న వైద్యులు



తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఈ ఉదయం ఆయన మార్నింగ్ వాక్ చేస్తుండగా... ఆయనకు కళ్లు తిరిగినట్టు అనిపించింది. దీంతో, ఆయనను హుటాహుటిన చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. స్టాలిన్ ను ఆసుపత్రిలో చేర్పించే సమయంలో ఆయన కుమారుడు, డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయనిధి కూడా ఆయన వెంట ఉన్నారు. మరోవైపు, స్టాలిన్ అస్వస్థతకు గురయ్యారనే వార్తతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా, అపోలో మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ స్పందిస్తూ... ఆరోగ్యపరంగా స్టాలిన్ కు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఆయన లక్షణాలను పరిశీలించామని, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించామని వెల్లడించారు.

## గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమంలో భాగంగా

# ఎంబీబీఎస్ విద్యార్థిని సుస్మితకు ఆర్థిక సహాయం

* వైద్య దంపతులను అభినందించిన కేటీఆర్
* కృతజ్ఞతలు తెలిపిన వైద్య విద్యార్థి సుస్మిత తల్లిదండ్రులు



హైదరాబాద్ జులై21(సమయం న్యూస్) : తన జన్మదిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు నిర్వహిస్తున్న "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమం మరోసారి మానవతా విలువలను చాటిచెప్పింది. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం, వెంకటాపూర్ కు చెందిన సుస్మిత హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతుంది. అయితే పేద కుటుంబానికి చెందిన సుస్మిత తన చదువు కోసం ఆర్థిక సాయం చేయాలని ట్విట్టర్ (X) వేదికగా కేటీఆర్ ని కోరింది. సుస్మిత విజ్ఞప్తికి స్పందించిన కేటీఆర్... సాయం చేస్తానని హామీ ఇచ్చారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు నిర్వహించే "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమం స్పూర్తితో ప్రసిద్ధ న్యూరో ఫిజిషియన్ డా. చంద్ర శేఖర్ పాతకోటి (MD/DM), ఆయన భార్య డా. ప్రణయ వాణి లు సుస్మిత చదువుకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని ప్రకటించారు. ఇవాళ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. దుబ్బాక మండలం రాజక్కపేట చెందిన డా. చంద్రశేఖర్ ప్రస్తుతం ముషీరాబాద్ కేర్ హాస్పిటల్, నాచారంలోని శ్రీపూజా హాస్పిటల్‌లలో వైద్య సేవలందిస్తున్నారు. ఇవాళ కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్ న కలిసిన వైద్య విద్యార్థి సుస్మిత ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య దంపతులను అభినందించిన కేటీఆర్ వారిని శాలువాతో సత్కరించారు.

# ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

* రాజకీయ పోరాటం చేయొద్దని హితవు
* అది అధికార దుర్వినియోగమేనని ఆగ్రహం
* కర్ణాటక హైకోర్టు తీర్పుపై పిటిషన్ ను తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం



సూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) భూముల అక్రమ కేటా యింపుల కేసులో దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. భూముల అక్రమ కేటాయింపుల వ్యవహారంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్ లకు జారీ చేసిన సమన్లను హైకోర్టు కొట్టివేసిందని ఈడీ గుర్తుచేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలిస్తూ.. ఈ వ్యవహారంలో ఈడీ రాజకీయ పోరాటం చేస్తోందని సుప్రీం ధర్మాసనం విమర్శించింది. ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగం కిందకే వస్తుందని వ్యాఖ్యానించింది. పిటిషన్ పరిగణనలోకి తీసుకోవడంలేదని స్పష్టం చేసింది. ఈడీని రాజకీయ పోరాటాలకు ఎందుకు ఉపయోగిస్తున్నారంటూ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ కేసు విచారణకు స్వీకరించడంపై సీజేఐ బెంచ్ అయిష్టత వ్యక్తం చేసింది.

## బంగ్లాదేశ్ విమాన ప్రమాదంలో

# 19కి పెరిగిన మృతుల సంఖ్య...

* కూలిపోయింది చైనా తయారీ విమానం!
* 16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ మృతి
* కొనసాగుతున్న సహాయక చర్యలు



బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో ఉన్న మైల్‌స్టోన్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రాంగణంలో సోమవారం ఓ యుద్ధ విమానం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 19కి పెరిగింది. మృతుల్లో 16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ ఉన్నారు. ఈ మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో, గాయపడిన వారి సంఖ్య ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయిన విమానం ఎఫ్7బీజీఐ రకానికి చెందినది. ఇది చైనా జె7 యుద్ధ విమానానికి అధునాతన వెర్షన్. బంగ్లాదేశ్ వాయుసేన వద్ద ఉన్న 16 విమానాల్లో ఇది ఒకటి. స్థానిక నివేదికల ప్రకారం, ఎఫ్7బీజీఐ విమానం సాధారణ శిక్షణ విధుల్లో ఉండగా ఈ ప్రమాదం జరిగింది. టీవీ ఫుటేజ్, ఆన్‌లైన్‌లో షేర్ చేయబడిన వీడియోలలో ప్రమాద స్థలం వద్ద మంటలు, పొగ దట్టంగా వెలువడుతూ కనిపించాయి. అత్యవసర సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఓ వీడియోలో శిథిలాల కింద కూరుకుపోయిన విమాన ఇంజిన్ దృశ్యం భీతావహంగా ఉంది. దూరం నుంచి తీసిన మరో వీడియోలో మండుతున్న శిథిలాల వద్దకు ప్రజలు గుమిగూడటం, ఒక అంతస్తు పాఠశాల భవనం మంటల్లో కాలిపోవడం కనిపించింది మరో వీడియోలో, గాయపడిన ఓ వ్యక్తి మసి, శిథిలాల మధ్య నుంచి చిరిగిన దుస్తులతో అక్కడి నుండి దూరంగా వెళుతూ కనిపించాడు.

# ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా



పార్లమెంటు వర్షాకాల సమావేశాల వేళ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. వైద్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు పంపిన లేఖలో ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే ధన్‌ఖడ్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. 2022 ఆగస్టులో ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ''ఆరోగ్య సంరక్షణతోపాటు వైద్యుల సలహాలను పాటించేందుకు వీలుగా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నాను. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. నా పదవీ కాలంలో మద్దతుగా నిలిచిన రాష్ట్రపతి, ప్రధాని, పార్లమెంటు సభ్యులందరికీ కృతజ్ఞతలు. వారి నుంచి లభించిన అమూల్యమైన సహకారం, ఆప్యాయతలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

# సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

* నేడు ప్రారంభమైన పార్లమెంటు వర్షా కాల సమావేశాలు
* ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తున్నారన్న రాహుల్
* ఎన్డీయే ప్రభుత్వం వారికి అనుకూలమైన విధానాలను సృష్టించుకుంటోందని మండిపాటు

కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ... మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోదీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ తో పాటు, పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్ సభలో విపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీలు ఆందోళనను విరమించాలని లోక్ సభ స్పీకర్ పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో, స్పీకర్ సభను



కాసేపు వాయిదా వేశారు.

# మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... ప్రధాన లబ్ధిదారుడు జగనే: యనమల

* ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్
* రూ.3,500 కోట్లు దోచుకున్నారన్న యనమల
* రికవరీ చట్టం అమలు చేయాలని సూచన



ఏపీ లిక్కర్ స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టయిన నేపథ్యంలో టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు స్పందించారు. ఈ లిక్కర్ స్కాంలో జగన్ రూ.3,500 కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. ఈ స్కాంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... జగన్ ప్రధాన లబ్ధిదారుడు అని యనమల స్పష్టం చేశారు. లిక్కర్ స్కాంలో దోచుకున్న సొమ్మును రాబట్టేందుకు రికవరీ చట్టాన్ని అమలు చేయాలని, లేదా మరో చట్టం తీసుకురావాలని అన్నారు. లిక్కర్ స్కాం కేసును కక్షపూరిత కేసు అని వైసీపీ నేతలు అంటున్నారని, నేరం నుంచి తప్పించుకునేందుకు వారు అలా అంటున్నారని విమర్శించారు. కుంభకోణాలకు పాల్పడిన వారిని ప్రజాకోర్టులోకి తీసుకురావాలని అన్నారు.

# హైకోర్టు జడ్జిని 'వర్మ' అంటున్నారు ఆయన మీ స్నేహితుడా?..

## లాయర్ పై సీజేఐ సీరియస్

* ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తిని ఏకవచనంలో సంబోధించడంపై ఆగ్రహం
* ఆయన ఇప్పటికీ జడ్జిగానే ఉన్నారని గుర్తుచేసిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్
* అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయన జడ్జి స్థానానికి అనర్హుడన్న లాయర్
* న్యాయ సూత్రాల గురించి ధర్మాసనానికి చెప్పొద్దంటూ సీజేఐ హెచ్చరిక




ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారంతో అభిశంసన ముప్పు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో సుప్రీంకోర్టు సీరియస్ గా స్పందించింది. జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన పిటిషన్ ను తోసిపుచ్చింది. ఈ పిటిషన్ ను అత్యవసరంగా విచారించాలని దరఖాస్తుదారుడి తరఫు న్యాయవాది చేసిన వినతిని తోసిపుచ్చింది. ఈ సందర్భంగా జస్టిస్ యశ్వంత్ వర్మను 'వర్మ' అంటూ సంబోధించిన లాయర్ పై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'జస్టిస్ యశ్వంత్ వర్మను, వర్మ అని సంబోధిస్తున్నారు.. ఆయన మీ స్నేహితుడా' అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. జస్టిస్ వర్మ ఇప్పటికీ న్యాయమూర్తేనని గుర్తుచేశారు. ఓ హైకోర్టు న్యాయమూర్తిని ఎలా సంబోధించాలో తెలియదా అంటూ సీరియస్ అయ్యారు. దీంతో న్యాయవాది మాథ్యూస్ నెడుంపర స్పందిస్తూ.. జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఈ ఆరోపణల కారణంగా న్యాయమూర్తి స్థానానికి ఆయన సరితూగరని అన్నారు. ఈ వివరణతో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మరింత సీరియస్ గా స్పందించారు. తమకు న్యాయ సూత్రాలు బోధించే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు.

# రేవంత్ 46 సార్లు ఢిల్లీకి వస్తే ప్రధానిని కలిశారు కానీ, రాహుల్ అపాయింట్‌మెంట్ దక్కలేదు

* ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు ఎప్పుడు సమయం కోరినా ఇచ్చారన్న ఎన్ రామచందర్ రావు
* సొంత పార్టీ సీఎంకు రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదని నిలదీత
* బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్న తెలంగాణ బీజేపీ అధినేత

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 46 సార్లు ఢిల్లీకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ లభించలేదని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను మాత్రం కలిశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. ప్రధాని, కేంద్ర మంత్రులు ఆయన ఎప్పుడు కోరినా సమయం ఇచ్చారని గుర్తు చేశారు. కానీ సొంత పార్టీ ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం కేంద్రం బాధ్యత అని చెబుతున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ ఎలా తీసుకువచ్చారని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. అసాధ్యమని తెలిసినప్పటికీ బిల్లు తీసుకురావడం సరికాదని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం



బిల్లు తీసుకువచ్చారని ఆరోపించారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీపై నిందలు వేస్తే సహించేది లేదని అన్నారు. ముస్లింలకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్ తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే సుప్రీంకోర్టు కూడా అనుమతించదని రామచందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని ఎలా నడపాలనే విషయమై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు తాను ఢిల్లీ వచ్చానని ఆయన వెల్లడించారు.

## లిక్కర్ మాఫియాకు తలొగ్గారు

### రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక

* కులవృత్తులను భూస్థాపితం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
* కల్లు దుకాణాలను బంద్ చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్న శ్రీనివాస్ గౌడ్
* కుల వృత్తుల బాగోగులపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్న బీఆర్ఎస్ నేత



కులవృత్తులను భూస్థాపితం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్తీ పేరిట పూర్తిగా గీత వృత్తిని రూపుమాపేయాలని దురాలోచన చేస్తోందని బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లు దుకాణాలను బంద్ చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గౌడ సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు త్వరలో కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు. కుల వృత్తుల బాగోగులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ఆయన ఆరోపించారు. మొదట ఔటర్ రింగు రోడ్డు లోపల, ఆ తర్వాత ఔటర్ రింగు రోడ్డు బయట కల్లును నిషేధించాలని భావిస్తున్నట్లు అర్థమవుతోందని అన్నారు. కల్లు కాంపౌండుపై నిషేధం విధిస్తే లక్షలాది మంది రోడ్ల మీద పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కల్లును బంద్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లిక్కర్ కంపెనీలు, డిస్టిలరీలు అన్నీ ఒకరిద్దరు చేతుల్లోనే నడుస్తున్నాయని ఆయన అన్నారు. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని అన్నారు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కల్తీ కల్లును అరికట్టడంలో ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## రాజ్యసభలో టీడీపీ ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమాధానం

* నేటి నుంచి పార్లమెంటు వర్షా కాల సమావేశాలు
* డీఎంఎఫ్ నిధులపై ప్రశ్నలు అడిగిన సానా సతీష్ బాబు
* వివిధ ప్రాజెక్టుల వివరాలు అందించిన కిషన్ రెడ్డి

గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) కింద సేకరించిన నిధులు, వాటి వినియోగంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వివరాలు వెల్లడించారు. టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, ముఖ్యంగా కాకినాడ జిల్లాలో డీఎంఎఫ్ నిధుల వినియోగం, ఖనిజాల వెలికితీత ద్వారా వచ్చిన ఆదాయంపై సమాచారం ఇచ్చారు. నేడు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎంఫ్ కింద సేకరించిన మొత్తం నిధులను, జిల్లాల వారీగా వివరాలు తెలియజేయాలని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అడిగారు. ముఖ్యంగా, కాకినాడలో వెలికితీసిన ఖనిజాల జాబితా మరియు వాటి నుండి వచ్చిన ఆదాయం, అలాగే డీఎంఫ్ నిధులను ఉపయోగించి అధిక ప్రాధాన్యత మరియు ఇతర ప్రాధాన్యతా రంగాలలో పూర్తయిన, కొనసాగుతున్న మరియు పెండింగ్ ప్రాజెక్టుల వివరాలను కూడా అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో, కిషన్ రెడ్డి కాకినాడ జిల్లాలో డీఎంఎఫ్ కింద మంజూరైన ప్రాజెక్టుల వివరాలను అందించారు.

* **కాకినాడలో డీఎంఎఫ్ ప్రాజెక్టుల పురోగతి:**

**అధిక ప్రాధాన్యత ప్రాజెక్టులు:** కాకినాడకు అధిక ప్రాధాన్యత కింద 125 ప్రాజెక్టులు మంజూరు కాగా, అందులో 59 పూర్తయ్యాయి. 9 ప్రాజెక్టులు రద్దయ్యాయి, మరియు 57 ప్రాజెక్టుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

**ఇతర ప్రాధాన్యత ప్రాజెక్టులు:** ఇతర ప్రాధాన్యతా రంగాల కింద మంజూరైన 169 ప్రాజెక్టులలో 10 పూర్తయ్యాయి, 121 రద్దయ్యాయి. మిగిలిన వాటిపై స్పష్టమైన సమాచారం లేదు.

* **డీఎంఎఫ్ నిధుల కేటాయింపు –**



**జిల్లాల వారీగా:**

202425 ఆర్థిక సంవత్సరంలో డీఎంఫ్ నిధుల కేటాయింపులో నంద్యాల, కడప జిల్లాలు ముం దున్నాయి. నంద్యాల జిల్లాకు అత్యధికంగా రూ.18.46 కోట్లు కేటాయించారు. ఆ తర్వాత కడప జిల్లాకు రూ.15.17 కోట్లు కేటాయించారు. అతి తక్కువ నిధులు పొందిన జిల్లాలలో కృష్ణా, అల్లూరి సీతారామరాజు, మరియు విశాఖపట్నం ఉన్నాయి.

* **కాకినాడ జిల్లాలో ఖనిజ ఆదాయం:**

కాకినాడ జిల్లాలో ఖనిజాల వెలికితీత మరియు తద్వారా లభించిన ఆదాయం వివరాలను కూడా కిషన్ రెడ్డి వెల్లడించారు. కాకినాడలో వెలికితీసిన లేటరైట్ ఖనిజం ద్వారా రూ.36.86 కోట్ల ఆదాయం లభించిందని తన సమాధానంలో పేర్కొన్నారు.

## ఇద్దరు తెలంగాణ వాసులను వరించిన చేనేత పురస్కారాలు

కేంద్ర చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ 2024 సంవత్సరానికి గాను చేనేత రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు ప్రకటించింది. ఈ సంవత్సరం 5 సంత్ కబీర్ అవార్డులు 19 జాతీయ చేనేత అవార్డులు సహా మొత్తం 24 మందికి కేంద్రం అవార్డులు ప్రకటించింది. మొత్తం 19 మందిని చేనేత అవార్డులకు ఎంపిక చేయగా ఇందులో తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు ఎంపిక అయ్యారు. యువ చేనేత విభాగంలోగూడ పవన్, మార్కెటింగ్ విభాగంలో గజం నర్మదకు అవార్డులు వరించాయి. వీటిని 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 7న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. అయితే వీరిద్దరిది యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక కావడం గమనార్హం. గూడ పవన్ సహజ సిద్ధమైన రంగులను పట్టుదారానికి అద్ది జిఐ



ట్యాగ్ పొందిన తేలియా రుమాల్ డిజైన్ తో పట్టుచీరను నేశారు. ఈ చీరలు ప్రాచీన సంప్రదాయం ప్రతిబింబించి ఆకృతులు అద్ది ముడతలు పడని మృదుత్వంతో చీరను రూపొందించారు. ఇక పుటపాక గ్రామానికి చెందిన గజం నర్మద హైదరాబాదులో నరేందర్ హ్యాండ్లూమ్స్ పేరుతో చేనేత వస్త్రాల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ప్రతిఏటా చేనేత వస్త్రాల అమ్మకంలో 8 కోట్ల రూపాయల టర్నోవర్ చేస్తున్నది. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చేనేత అవార్డుల 2024 పురస్కారంలో మార్కెటింగ్ విభాగంలో ఆమెకు అవార్డు వరించింది.

## ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు రివర్స్ అయ్యాయి

* తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఇదివరకు ఏపీలో 10 ఎకరాలు వచ్చేదన్న హరీశ్ రావు
* ఇప్పుడు ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాలు వస్తోందన్న మాజీ మంత్రి
* రాష్ట్రంలోని మెజార్టీ పరిషత్‌లు గెలుచుకుంటామని హరీశ్ రావు ధీమా

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక భూముల ధరలు రివర్స్ అయ్యాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఏపీలో పది ఎకరాలు వచ్చేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఏపీలో ఎకరం భూమి అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాలు వస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక



తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ, మరో రెండేళ్లు కాంగ్రెస్ పాలన కొనసాగితే భూముల రేట్లు సగానికి పడిపోతాయని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రుణమాఫీ 30 పైసలు, ఎగ్గొట్టింది 70 పైసలు అని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం రాష్ట్రంలోని 31 జిల్లా పరిషత్‌లలో 16-18 బీఆర్ఎస్ సొంతం చేసుకోబోతుందని తేలిందని అన్నారు. సిద్దిపేటలోని మెజార్టీ మండలాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎలా ఉండేది, కాంగ్రెస్ హయాంలో ఎలా అయిందో ప్రజలకు అర్థమైందని అన్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో లక్షా 68 వేల ఉద్యోగాలు ఇచ్చారని ఆయన వెల్లడించారు. నాడు అశోక్ నగర్ వెళ్లిన రాహుల్ గాంధీ ఇప్పుడు పత్తా లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి అశోక్ నగర్‌లో విద్యార్థులు, నిరుద్యోగులు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు ఇబ్బందులు మొదలయ్యాయని అన్నారు.



## బండి సంజయ్ తో మల్లారెడ్డి కోడలు భేటీ

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు భేటీ అయ్యారు. నేడు మేకలమండి బీజేపీ లీడర్ ఇంట్లో కేంద్రమంత్రితో కలిసి మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి లంచ్ కి అటెండ్ అయ్యారు. అయితే ప్రీతిరెడ్డి ప్రస్తుతం గులాబీ పార్టీలో కొనసాగుతుండగా.. వీరి భేటీ ప్రస్తుతం ఇరు పార్టీల్లో హాట్ టాపిక్ గా మారింది. అంతే కాకుండా నిన్న పాతబస్తీలో జరిగిన బోనాల వేడుకలో బండి సంజయ్ ఫోటోతో ప్రీతిరెడ్డి ఫ్లెక్సీలు వెలిశాయి. కాగా నేడు వారు ఇరువురు ప్రత్యేక సమావేశం కావడం వెనుక ఏమై ఉండవచ్చునని రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రీతిరెడ్డి త్వరలోనే బీజేపీలో చేరనుందని, అందుకే బీజేపీ నాయకులతో చర్చలు జరుపుతోందని వార్తలు వినిపిస్తున్నాయి.

## రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ బాటలో నడిపిస్తున్నాం..

శాంతిభద్రతల పర్యవేక్షణ లో భాగంగా ప్రజారక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు అన్నారు. సోమవారం గోరి కొత్తపల్లి మండలంలో నూతనంగా నిర్మితమైన పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, చట్ట వ్యవస్థ పటిష్టంగా ఉండేలా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గోరి కొత్తపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇది స్థానిక ప్రజలకు రక్షణకు భాసటగా నిలుస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా గణపురం మండలం చెల్పూర్ లో రూ.5.50 కోట్లు కేటి పిపి సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సంక్షేమంగా పనిచేస్తున్నామని కొనియాడుతూ ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక అని, మహిళలకు మహిళా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేసి ఆర్ టి సి బస్సులు, పెట్రోల్ బంక్ లు , సోలార్ పవర్ కేంద్రాలు, ధాన్యం సేకరణ కేంద్రాలు, మహిళా క్యాంటీన్లు, అమ్మ ఆదర్శ పాఠశాలలు లాంటి కార్యక్రమాలు ఆడబిడ్డలను ముందు పెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్న 10 నెలలో రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని, రైతు భరోసా 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, రూ. 500లకె గ్యాస్ సిలిండర్, పేదలకు మెరుగైన వైద్య సేవలకు రూ. 10 లక్షలు ఆరోగ్య శ్రీ ఇస్తున్నామని, 5 లక్షల కొత్త రేషన్ కార్డు లతో పాటు 16 లక్షల కొత్త పేర్లను పాత కార్డులలో నమోదు చేశామని తెలిపారు.




## రేపు టెట్ ఫలితాల విడుదల

టెట్ అభ్యర్థులకు బిగ్ అలర్ట్. తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (TG TET) 2025 జూన్ సెషన్ ఫలితాలు రేపు విడుదల కానున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు ఈ ఫలితాలు ఆధికారిక వెబ్‌సైట్స్ https://tgtet.aptonline.in/tgtet/ మరియు https://schooledu.telangana.gov.in/ లో అందుబాటులో ఉంటాయి. ఈమేరకు రాష్ట్ర విద్యాశాఖ ఓ ప్రకటన జారీ చేసింది. TG TET 2025 పరీక్ష జూన్ 18 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించబడింది. ప్రాథమిక కీ ఇప్పటికే విడుదల కాగా.. రేపు ఫలితాలతో పాటు తుది ఆన్సర్ కీ కూడా విడుదల కానుంది.

## లార్డ్స్ లో ఔటైన తీరు బాధించింది.. మాంచెస్టర్ టెస్టులో బుమ్రా ఆడతాడు

: సిరాజ్



ఇంగ్లాండ్‌తో ఈ నెల 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనున్న నాలుగో టెస్టులో జస్‌ప్రీత్ బుమ్రా ఆడతాడని మహ్మద్ సిరాజ్ తెలిపాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడతాడని మేనేజ్‌మెంట్ గతంలోనే స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడిన బుమ్రా.. నాలుగో టెస్టులో ఆడతాడా? లేదా అనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో మాంచెస్టర్ టెస్టులో బుమ్రా బరిలోకి దిగుతాడని సిరాజ్ ధ్రువీకరించాడు. 'జస్సీ భాయ్ (బుమ్రా) ఆడతాడు. ఇప్పటివరకు నాకు అదే తెలుసు. కానీ, కాంబినేషన్ మారుతూనే ఉంటుంది. ఇంగ్లాండ్ బ్యాటింగ్ అటాక్‌ను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంతవరకు సరైన ప్రదేశాల్లో బంతులు సంధించాలనుకుంటున్నాం. ఎందుకంటే ఇంగ్లాండ్ బ్యాటర్లు లార్డ్స్‌లో చాలా ఓపికతో బ్యాటింగ్ చేశారు. వారు ఎలా ఆడినా మా ప్రణాళిక మాత్రం ఇదే. లార్డ్స్ టెస్టులో నేను ఔటైన తీరు బాధించింది. ఆ మ్యాచ్‌లో మేం గెలిస్తే 21 ఆధిక్యంలో ఉండేవాళ్లం. జడ్డూ భాయ్ (రవీంద్ర జడేజా) ఎంతో పోరాడాడు. కానీ, సిరీస్ ఇంకా ముగియలేదని, బ్యాటింగ్‌పై దృష్టిసారిస్తానని నాకు నేనే చెప్పుకొన్నా. ఆస్ట్రేలియా పర్యటన నుంచి మేం (టెయిలెండర్లు) తీవ్రంగా కృషి చేస్తున్నాం. లార్డ్స్ టెస్టులో 22 పరుగుల తేడాతో ఓడిపోవడం తీవ్రంగా బాధించింది' అని సిరాజ్ వివరించాడు. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు ఆడిన సిరాజ్ 13 వికెట్లతో టాప్ వికెట్‌టేకర్‌గా ఉన్నాడు. బుమ్రా రెండు మ్యాచ్‌లు ఆడి 12 వికెట్లు తీశాడు.

## పృథ్వీ షా.. సర్ఫరాజ్ ఎలా స్లిమ్‌గా మారాడో చూడు

: కెవిన్ పీటర్సన్



భారత క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ బరువు తగ్గి స్లిమ్‌గా మారడంపై ఇంగ్లాండ్ మాజీ ఆటగాడు కెవిన్ పీటర్సన్ సంతోషం వ్యక్తం చేశాడు. బొద్దుగా ఉండటంతో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న సర్ఫరాజ్.. తిరిగి టెస్టు జట్టులో చోటు సంపాదించడం కోసం ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాడు. అతను రెండు నెలల్లోనే 17 కిలోల బరువు తగ్గి స్లిమ్‌గా మారాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారగా.. అవి కాస్తా ఇంగ్లాండ్ మాజీ ఆటగాడు కెవిన్ పీటర్సన్ కంటపడ్డాయి. సర్ఫరాజ్ సన్నగా మారడంపై హర్షం వ్యక్తం చేసిన పీటర్సన్.. ఫిట్‌నెస్ సమస్యలతో జాతీయ జట్టులో చోటు కోల్పోయిన యువ బ్యాటర్ పృథ్వీ షా విషయాన్ని ప్రస్తావించాడు. సర్ఫరాజ్ ఖాన్ ఎలా స్లిమ్‌గా మారాడో పృథ్వీ షాకు చూపించాలని కోరాడు. 'అద్భుతమైన ప్రయత్నం సర్ఫరాజ్..! నీకు హృదయపూర్వక అభినందనలు. మైదానంలో మరింత మెరుగైన, స్థిరమైన ప్రదర్శనకు ఇది (బరువు తగ్గడం) కచ్చితంగా దోహదపడుతుందని ఆశిస్తున్నా. మళ్లీ జాతీయ జట్టుకు ఆడాలనే సంకల్పంతో నువ్వు కష్టపడుతున్న తీరు నాకెంతో [illegible] సన్నగా మారిన విషయాన్ని పృథ్వీ షాకు ఎవరైనా చెప్పండి. అతను కూడా ఇలా మారొచ్చు. దృఢమైన శరీరంలోనే దృఢమైన మనసు ఉంటుంది' అని పీటర్సన్ ఎక్స్ (ట్విటర్)లో పోస్టు పెట్టాడు. కెరీర్ ఆరంభంలో అద్భుతమైన ఆటతీరుతో భవిష్యత్ సూపర్‌స్టార్ అనిపించుకున్న పృథ్వీ షా ఆ తర్వాత క్రమంగా పట్టుతప్పాడు. ఫిట్‌నెస్ కోల్పోయి లావయ్యాడు. ఫామ్ కోల్పోయి క్రమంగా జాతీయ జట్టుకు దూరమయ్యాడు. గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలోనూ అతడిని తీసుకునేందుకు ఏ ఫ్రాంఛైజీ ఆసక్తి చూపించలేదు. అయితే, ఆ తర్వాత దేశవాళీల్లో రాణించినప్పటికీ పెద్దగా అవకాశాలు రాలేదు.

## రాముడిగా సల్మాన్‌ఖాన్.. సీతగా సోనాలీ బింద్రే కానీ..



స్టార్ నటులు, భారీ బడ్జెట్‌తో బాలీవుడ్ డైరెక్టర్ నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ' ప్రాజెక్టులపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇటీవల విడుదలైన గ్లింప్స్ మరిన్ని అంచనాలు పెంచింది. మరి, రాముడిగా సల్మాన్‌ఖాన్ నటించిన 'రామాయణ' గురించి మీకు తెలుసా? ప్రస్తుతం అదే హాట్‌టాపిక్. సల్మాన్ ఖాన్‌తో ఆయన సోదరుడు సోహైల్ ఖాన్ ఆ చిత్రాన్ని 90ల్లో ప్రారంభించారు. సోహైల్ దర్శకత్వంలో 40 శాతం చిత్రీకరణ పూర్తయింది. అప్పటికే సల్మాన్ ప్రమోషన్స్ కూడా చేశారు. తెర వెనుకా.. విల్లు, బాణం పట్టుకుని నాటి ప్రేక్షకులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఆ చిత్రంలో సోనాలీ బింద్రే సీతగా నటించారు. పూజా భట్ మరో కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ప్రయాణంలోనే సోహైల్, పూజల మధ్య రిలేషన్‌షిప్ ఏర్పడింది. ఈ విషయం సొహైల్ తండ్రి సలీమ్ ఖాన్‌కు తెలియడంతో రిలేషన్‌షిప్ వద్దని వారించారట. ఆయా పరిణామాల కారణంగా పూజా భట్ ఆ సినిమా నుంచి వైదొలగారని, సల్మాన్ ఎంతగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయిందని, దీంతో సినిమాని ఆపేశారని టాక్. నితేశ్ రూపొందిస్తున్న 'రామాయణ'లో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ (Yash) నటిస్తున్న సంగతి తెలిసిందే. వీఎఫ్‌ఎక్స్ ప్రాధాన్యంగా తెరకెక్కుతున్న ఈ సినిమా బడ్జెట్ దాదాపు రూ.4000 కోట్లని నిర్మాత నమిత్ మల్హోత్రా చెప్పడం గమనార్హం. ఈ సినిమా తొలి భాగం వచ్చే ఏడాది

# సినిమా

## రెండు సినిమాలకు ప్లాన్



హిట్ 3 మూవీతో సక్సెస్ అందుకున్న నేచురల్ స్టార్ నానీ ప్రస్తుతం ప్యారడైజ్ సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. ఈ మూవీని వచ్చే ఏడాది మార్చి ఎండింగ్ రిలీజ్ లాక్ చేశారు. ఆయన సినిమా అంటే అనుకున్న సమయానికి కచ్చితంగా పూర్తి చేసేలా ప్లానింగ్ ఉంటుంది. దీంతో వచ్చే ఏడాదితో ఈ మూవీ తర్వాత మరో సినిమా రిలీజ్ చేయాలని చూస్తున్నాడట నేచురల్ స్టార్. నాని లైన్‌లో ఉన్న దర్శకుడు సుజిత్.. ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో ఓజీ మూవీ చేస్తున్నాడు. అది ఈ ఏడాది సెప్టెంబరులో రిలీజ్ కానుంది. ఆ సినిమా పూర్తి కాగానే నేచురల్ స్టార్‌తో మూవీ సెట్స్ మీదకు వెళుతుందట. అదొక లవ్ స్టోరీ అని తెలుస్తోంది. నానీ-సుజిత్ కాంబో సినిమాను డీవీవీ దానయ్య నిర్మిస్తున్నట్లు సమాచారం. ఒకవైపు ఓజీ చేస్తూనే మరోవైపు సుజిత్ నాని ప్రీ ప్రొడక్షన్ వర్క్ చూస్తున్నాడట. అక్టోబరులో సినిమా మొదలుపెట్టి ఏడాదిలో రిలీజ్ చేసేలా హీరో ప్లాన్ చేశారట. అంటే వచ్చే ఏడాది ఫస్ట్ హాఫ్‌లో ప్యారడేజ్ మూవీ వస్తే.. సెకండ్ హాఫ్‌లో రెండో సినిమా రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నాడని సమాచారం.

## నైట్ షూట్స్ .. చాలా ఇష్టం



సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'కూలీ' ఒకటి. రజనీకాంత్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీలో శ్రుతిహాసన్, నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఆగస్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రంలో శ్రుతి హాసన్‌ది నెగెటివ్ షేడ్ ఉన్న క్యారెక్టర్ అని, యాక్షన్ సీన్స్ కూడా ఉంటాయనే ఊహాగానాలు నెలకొన్నాయి. కాగా.. తన పాత్ర గురించిన వివరాలేమీ బయట పెట్టకుండా ఈ అమ్మడు 'కూలీ' సినిమా గురించి ఆసక్తికర విషయాలను ప్రేక్షకులతో పంచుకుంది. 'కెమెరా ముందు నటీనటులకే కాదు.. దాని వెనుక డైరెక్టర్‌కి కూడా ఈ సినిమా ఓ సవాల్. లోకేశ్ కనగరాజ్ అలాంటి కాన్సెప్ట్‌తో ఈ మూవీ తీశారు. లొకేషన్‌లో ప్రతి ఒక్కరూ వర్క్ మీదే ఫోకస్ పెట్టాం. సీన్స్ అన్నీ కూడా ఎక్కువగా నైట్ షూట్స్ చేశాం. ఇందులో అన్నిరకాల ఎమోషన్స్ ఉంటాయి. నాకు నైట్ షూట్స్ అంటే చాలా ఇష్టం. సీన్ పర్ఫెక్ట్‌గా వచ్చేవరకూ లొకేషన్‌లో ఎవరూ నిద్రపోలేదు. ఇలా సెట్‌లో అందరూ చాలా ఉత్సాహంగా పని చేయడం అనేది అరుదుగా జరుగుతుంటుంది. మంచి కంటెంట్ ఉన్నప్పుడు ఇలా అందరూ లీనమైపోతాం. 'కూలీ' అనేది నాకు అద్భుతమైన అనుభూతిని మిగిల్చిన చిత్రం' అని శ్రుతి చెప్పుకొచ్చింది.



"

ఐశ్వర్య మీనన్ మరోసారి శక్తివంతమైన స్టైల్ స్టేట్‌మెంట్‌ను ఇచ్చింది, చమత్కారం మరియు సమకాలీన గ్లామ్‌ను అద్భుతంగా సమతుల్యం చేసిన లుక్‌తో అభిమానులను ఆకర్షించింది. సొగసైన నల్లటి దుస్తులను ధరించి, ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ క్యాప్షన్‌ను - "ఎ లిటిల్ నోయిర్, ఎ లిటిల్ నియాన్ □" - అప్రయత్నమైన తేజస్సుతో జీవం పోసింది. ఇది కాలాతీతంగా మరియు రిఫ్రెషింగ్‌గా ఆధునికంగా అనిపించిన బోల్డ్ ఫ్యాషన్ క్షణం.

## జర్నీ బిగిన్స్

### కాంతార చాప్టర్1 రిలీజ్ డేట్ ఫిక్స్

కన్నడ స్టార్ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1'. గతంలో వచ్చిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. తాజాగా మూవీ టీం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. 'జర్నీ బిగిన్స్' అంటూ గ్లింప్స్‌ను రిలీజ్ చేసింది. సినిమా షూటింగ్ పూర్తయినట్లు తెలుపుతూ మేకర్స్ ఓ వీడియోను షేర్ చేశారు. ఇందులో రిషభ్ జిమ్‌లో కసరత్తులు, భారీ సెట్స్ ఏర్పాటు చేయడం, అడవుల్లో చిత్రీకరించిన సీన్లను చూపించారు. దాదాపు మూడేండ్లలో 250 రోజుల పాటు షూటింగ్ జరిగినట్లు తెలిపారు. దీంతోపాటు రిలీజ్ డేట్‌ని సైతం ఫిక్స్‌చేశారు. అక్టోబర్ 2న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించారు.




## వారి యాక్టింగ్‌కు షాకయ్యా





బాలీవుడ్‌లో కొత్త కుర్రాడు అహాన్ పాండే, అనీత్ పద్దా జంటగా నటించిన లేటెస్ట్ రొమాంటిక్ డ్రామా 'సైయ్యారా'. యష్ రాజ్ ఫిలిమ్స్ నిర్మాణంలో దర్శకుడు మోహిత్ సూరి రూపొందించిన ఈ సినిమా ఈనెల 18న రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. కాగా.. ఈ మూవీలో అహాన్, అనీత్ నటనపై సెలబ్రిటీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా స్టార్‌హీరోయిన్ అలియా భట్ తన ఇన్‌స్టాలో ఒక నోట్ రాసింది. 'ఇద్దరు అందమైన తారలు పుట్టారు. నేను చివరిసారిగా ఇలాంటి నటులను ఎప్పుడు చూశానో గుర్తులేదు. వారి యాక్టింగ్‌కు నేను షాకయ్యా. నిజాయితీగా చెప్పాలంటే.. నేను మళ్లీ ఈ సినిమా చూస్తాను! అంటూ ఆలియా మెచ్చుకుంది. ఇక ఈ మూవీని తెరకెక్కించిన మోహిత్ సూరిపైనా ఆలియా ప్రశంసలు కురిపించింది. ఎంతటి గొప్ప అనుభూతి..ఎంతటి అద్భుత సంగీతం! సినిమాలు మాత్రమే మీకు ఇలాంటి అనుభూతినిస్తాయి. సైయ్యారా హృదయంతో, ఆత్మతో నిండి ఉంది. మీతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అందమైన సృష్టికి అభినందనలు. ఇది కేవలం సినిమా కాదు' అంటూ ఇన్‌స్టాలో రాసుకొచ్చింది.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.